

మద్యం దుకాణం వద్దంటూ ఎంఎల్ఏ సోమిరెడ్డికి వినతి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని నరుకూరు గ్రామంలో జన నివాసాల మధ్య మద్యం షాపును తొలగించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఐదు రోజులుగా స్థానికులు, మహిళ లు పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పోరాటం లో భాగంగా మంగళవారం సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని మహిళలు కలసి గ్రామంలో జనావాసాలు, దేవా లయాల సమీపంలో మద్యం దుకాణం తొలగించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి నరుకూరు జనవాసాల మధ్య లిక్కర్ షాపు పెట్టకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ప్రజలకు ఇ వ్వడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు, గ్రామస్తులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజలు సిపిఎం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రజలు వద్దు..క్యాడరే ముద్దు..!

"ప్రజలు గత ప్రభుత్వాన్ని ఛీదరించు కున్నారు...అందుకే మనకు 93 శాతం ఫలితాలి చ్చారు..వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి... ఎక్కడా ఇసుక.. మద్యం.. ఇతర అసాం ఘిక కార్యక్రమా లకు దూరంగా ఉండండి" అంటూ టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే గగ్గోలు పెడుతున్నా జిల్లాలోని ఎంఎల్ఎలు, ఇతర ప్రజా ప్రతినిధులు ఐ డోంట్‌కేర్ అంటూ వ్యవహ రిస్తున్నారు. ప్రజల బాగో గులు పట్టించు కోవడం పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. అధికార టిడిపి నేతలకు ఎన్నికల్లో పని చేసిన నేతలు, కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పించే పనిలో ఉన్నారు. ఇటీవల ఇసుక, మద్యం టెండర్లు పూర్తి చేశారు. మద్యం షాపుల్లో, ఇసుక రీచ్‌ల్లో వాటాలు పంపకిలో ఉన్నారు. రీచ్‌ల్లో లోడింగ్, అన్‌లోడింగ్, రవాణా వ్యవహారాలు, మద్యం షాపుల్లో వాటాలు, అక్కడే షాపుల ఏర్పాటు, కొత్త షాపుల నిర్మాణా లన్నిటి విషయాల్లో ఎంఎల్ ఎలు, వారి ముఖ్య అనుచరులు వ్యవహ రిస్తున్నారు. ప్రజలను పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

. ఇందుకూరుపేటలో మద్యం షాపు వద్దంటూ మహిళల ర్యాలీ

- ◆ప్రజా ప్రతినిధుల తీరిది
- ◆మద్యంషాపులు.. ఇసుక రీచ్‌ల్లో వాటాలు
- ◆అధినేత చెప్పినా డొంట్‌కేర్
- ◆తిలాపాపం..తలాపిడికెడు

ఇసుక డంప్ చేసిన దృశ్యం (ఫైల్)

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ప్రజలు కోటి ఆశలతో కొత్త ప్రభుత్వానికి చరిత్రలో ఎరుగని విజయం ఇచ్చారు. ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు చెబుతోంది. కొత్త పథకాలు అటుంచి, ఉన్న వాటినే అమలు అనుమానంగా మారింది. ప్రభుత్వం ఏర్పాటు తరువాత నెల రోజులు ఉద్యోగులు, సిబ్బంది బదిలీల విషయంలో ఎంఎల్ ఎలు, వారి అనుచరులు బిజీ బిజీగా గడిపారు. ఉద్యోగుల బదిలీలు పూర్తి చేసిన తరువాత ఇప్పుడు నూతన మద్యం, ఇసుక పాలసీ కోసం ప్రభు త్వం నిబంధనలు తీసుకొచ్చింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూట మి ప్రభుత్వ ఏర్పాటు కోసం టిడిపి, బిజెపి, జనసేన నేతలు పనిచేశారు. ప్రతిఫలం వచ్చిన మారుతో ప్రభుత్వం భారీ విజయం సొంతం చేసుకుంది. ఇదంతా తాము పనిచేయడం వల్లే సాధ్యమైందని అందరూ నేతలు, కార్యకర్తలు చెప్పు కుం టున్నారు. ఇందులో ఎంత వాస్త వం ఉన్నప్పటికీ, ప్రభుత్వం మాకు నామినేటెడ్ పదవులు, ఆర్థిక భరో సా, కల్పించా లని డిమాండ్ చేస్తు న్నారు. జిల్లా వ్యాపితంగా 182 షాపులు కోసం జిల్లా వ్యాపితంగా భారీగా దరఖాస్తులు స్వీకరించారు. ఒక్కో దరఖాస్తుకు రూ.2 లక్షలు చెల్లించారు. ఇందు కోసం జిల్లా వ్యాపితంగా 3,800 దర ఖా స్తులు వచ్చాయి. ప్రభుత్వానికి రూ.76 కోట్లు ఆదాయం వచ్చింది. ఒక్కో షాపు కోసం 20 నుంచి 38 మంది దరఖాస్తులు చేశారు. ఇందు లో అత్యధిక మంది అధికార పారీ నేతలే. తమ పార్టీ నేతలకు షాపులు రావాలనే ఉద్దేశంతో మంత్రి నారా యణ ఏకంగా రూ.2 కోట్లు చెల్లించి, 100 మందితో దరఖాస్తు చేయిం చారు. ఇసుక రీచ్‌ల కోసం ఇటీవల పడ మటి కంభంపాడు, మినగల్లు, పల్లిపాడు, విరువూరు, రీచ్‌లకు టెండర్లు పిలిచిన విషయం తెలిసిందే. అధికారపార్టీ నేతలకు అనుకూలంగా రాకపోవ డంతో వాటిని రద్దు చేశారు. ఇప్పుడు ప్రభుత్వం ఉచిత ఇసుక, రీచ్‌ల ఇలా అర్థంకాని వాదనలు చెబుతోంది.

ఇసుక, మద్యంలో తమ్ముళ్ల వాటాలు..!

ఇసుక రీచ్‌లు, మద్యం షాపుల్లో తెలుగు తమ్ముళ్ల వాటాలు వేసుకుం టున్నారు. కూటమి నుంచి బిజెపి, జనసేన నేతలు మా పరిస్థితి ఏమిటి అనే వాదన చేస్తున్నారు. 182 షాపుల్లో అత్యధిక షాపులు అధికార పార్టీనేతల కనుసైగల్లో నడుస్తు న్నాయి. ఎనిమిది నియోజకవర్గాల్లో పార్టీ తరఫున వచ్చిన షాపులను క్యాడర్లకు పంపిణీ చేశారు. రానిపార్టీ నేతలకు లైసెన్స్ యజ మానుల నుంచి వాటాలు ఇప్పిస్తు న్నారనే విమర్శలు వస్తున్నాయి. కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, సర్వేపల్లి, కందుకూరు, కావలి, ఉదయగిరి, ఆత్మకూరు నియో జక వర్గాల్లో మొత్తం వ్యవహారం నడుపుతున్నారు. తమ కోసం పనిచేసిన నేతలు, కార్యకర్తలు ఏదొకటి చేయాలంటూ ఎంఎల్ఏ చెబుతున్నారు. మద్యం షాపులు ఏ ప్రాంతంలో పెట్టాలి.? కూల్‌డ్రింక్స్, చికెన్ పకోడా షాపులు ఎవరు పెట్టాలి? ఎవరికి ఎంత శాతం కమీషన్ ఇవ్వాలి ? అంతా అధికార పార్టీనేతలు నిర్ణయిస్తున్నారు. మా ప్రాంతాల్లో మద్యం షాపులు పెట్టవద్దంటూ మహిళలు, స్థానిక ప్రజలు రోడ్డెక్కుతున్నారు. నెల్లూరు మెడికవర్ ఆసుపత్రి ప్రాంతంలో స్థానికులు ధర్నా చేశారు. ఇందుకూరు పేటలో మహిళలు రాస్తారోకో చేశారు. బుచ్చిరెడ్డిపాళెంలో ఆందోళన చేశారు. ఇలా అనేక ప్రాంతాల్లో ఆందోళనలు సాగుతున్నాయి. ఇసుక టెండర్లు రద్దు చేసిన తరువాత రీచ్‌లు, స్టోరేజ్ పాయింట్ వద్ద ట్రాక్టర్ లోడింగ్, అన్‌లోడింగ్, జెసిబిలు, మొత్తం అధికారపార్టీనేతలు చూస్తున్నారు. ఎవరు చెబితే వారే వాహనాలు ఏర్పాటుచేసేలా చూస్తున్నారు. కాంట్రాక్ట్ వర్కులు, రోడ్డు కూడా అధికార పార్టీ నేతలకే ముట్టజెబు తున్నారు. ప్రజల కష్టాలు, కన్నీళ్లు, బాధలు, తమకేమి పట్టడం లేదు. కేవలం తెలుగు తమ్ముళ్లను ఆర్థికంగా బలోపేతం చేసే పనిలోనే ఆపార్టీ నేతలుంటున్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వానికి, టిడిపి ప్రజల్లో అసంతృప్తి కనిపిస్తోంది.

40 మందికి నూతన ఆధార్ కార్డులు మంజూరు

ప్రజాశక్తి-గుడ్లూరు: లోని ఒకటో నంబరు సచివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన నూతన ఆధార్ కార్డులు మంజూరు కేంద్రంలో చిన్నారులు ,స్కూలు విద్యార్థులకు కలిపి మొత్తం 40 మందికి నూతన ఆధార్ కార్డులు మంజూరు చేసినట్లు ఎంపీడీఓ వై వెంకటేశ్వర్లు తెలిపారు. ఐదు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన ఆధార్ కేంద్రంలో ఆధార్ కార్డులు లేక ఇబ్బంది పడుతున్న వారందరూ దరఖాస్తు చేసుకొని నూతన ఆధార్ కార్డులు పొందవచ్చునని తెలిపారు.

స్పెషల్ ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల22 నుంచి 25వ తేదీ వరకు స్పెషల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలిపారు మండలంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఆధార్ కేంద్రాల వద్దకు బాధితులను తీసుకుని వెళ్లి నూరుశాతం అచీవ్మెంట్‌కు ప్రణాళిక బద్ధంగా అందరికీ సమాచారం అందించి నాలుగు రోజులు నిర్వహిస్తున్న ఈ స్పెషల్ ఆధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఆధార్ క్యాం పులు 22 గుడ్లూరు, 23 చెమిడిదపాడు, 24మోచర్ల, 25 చేవూరు సచివాల యాలలో నిర్వహించబడును స్పెషల్ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెరుగుతున్న రాళ్లపాడు నీటిమట్టం

ప్రజాశక్తి-లింగసముద్రం

రాళ్లపాడు ప్రాజెక్టు నీటిమట్టం మంగళవారం సాయంత్రానికి 17 అడుగులకు చేరింది. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రాజెక్టుకు నీరు రావడంతో నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది. ఎగువ ప్రాంతం నుంచి నీటి ప్రవాహం ఉండడంతో నీటిమట్టం పెరిగే అవకాశం ఉంటుందని ప్రాజెక్టు డిఇ వెంకటేశ్వరరావు చెప్పారు. అదేవిధంగా పాత స్కిల్‌వేలోని ఎనిమిదో నెంబర్ గేట్ నుంచి నీరు లీకేజ్ ద్వారా మన్నేరుకు వెళు తుండడంతో సిబ్బంది సహకారంతో అధికారులు నీటి లీకేజీ ను అరికట్టినట్లు తెలిపారు.

భవిష్యత్తులో ప్రజా పోరాటాలకు సిద్ధం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: ప్రజల పక్షాన నిలబడి భవిష్యత్తులో సిపిఎం ప్రజా పోరాటాలను, ప్రజా ఉద్యమాలను చేసేందుకు సిద్ధంగా ఉందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. స్థానిక పైడా రామయ్య కళ్యాణ మండపంలో మంగళ వారం ప్రాంతీయ కమిటీల మూడవ మహాసభను నిర్వహిం చారు. తొలుత సిపిఎం జెండాను ఎగురవేసి సీతా రాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు ప్రజా పోరాటాలకు బుచ్చిరెడ్డిపా లెం, దామరమడుగు గ్రామాలు శ్రీకారం చుట్టాయని తెలిపారు. ముఖ్యంగా భూ పోరాటాల ద్వారా అర్హులైన వారికి భూమిని అందించే విషయంలో ఈ రెండు గ్రామాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. రానున్న కాలంలో మరిన్ని ప్రజా ఉద్యమాలను చేపట్టి ప్రజల పక్షాన సిపిఎం నిలబడుతుందని గుర్తు చేశారు. ఇసుక విధానంలో వైసిపి, టిడిపి రెండు ఒకటేనని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న మద్యం విధానంలో గ్రామాల్లో బెల్ట్ షాపులు అధికంగా వచ్చే అవకాశం ఉందని వీటిపై పోరాటాలు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలపై దెబ్బ కొడుతున్నాయని కార్మికుల జీవితాలతో ఆటలాడుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతీ పరిధిలో తాగునీరు, పారిశుధ్యం, కార్మికుల జీతాల విషయంలో సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారంలో తమ పార్టీ పోరాటాలు చేస్తాయని వారికి అండగా నిలబడుతుం దని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ వెంకమ రాజు, తుళ్లూరు గోపాల్, జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల గురునాథం, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక.

సిపిఎం నూతన కమిటీని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గండవరపు శ్రీనివాసులు కార్యదర్శిగా ఎన్నికయ్యారు.సభ్యులుగా గరికపాటి సురేష్, పుత్తేటి మల్లికార్జున, పోతంశెట్టి శ్రీనివాసులు, చల్లకొలుసు మల్లికార్జున, మునుస్వామి, మద్దిశెట్టి సురేష్, నన్నం మాధవయ్య, రేకులగుంట అంకయ్య, అన్నె సురేష్, వెంకటరమణయ్యలు ఎన్నికయ్యారు. వీరంతా భవిష్యత్తులో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.

పలుచోట్ల పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని మాచర్లవారిపాలెం, వరక విపూడి, గ్రామ పంచాయతీలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరిగాయి. మండల వ్యవసాయధికారి వివి శిరీష రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏడీఏ రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వరిలో సుడోమోనస్, ట్రైకో డెర్మవిరిడి వాడకం గురించి రైతులకు వివరించారు. వరిలో కాలా నుగుణంగా రకాలను వేసుకోవాలని సూచించా రు. ఈ మేరకు బీపిటీ రకాన్ని అక్టోబర్ 15నుంచి 30 వ తేదీలోగా వేసుకోవాలని తెలిపారు. వ్యవసాయాధికారి శిరీష రాణి విత్తన శుద్ధి, రసాయనిక ఎరు వులు, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం గురించి వివరించారు. కార్యక్రమాలలో సర్పంచ్‌లు, మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖల అధికారులు ఎస్.డి నియాజ్, గ్రామ వ్యవసాయ సహాయకులు విద్యాసాగర్, వైష్ణవి, రైతులు పాల్గొన్నారు.

గ్రామ సభలు పెట్టాలి

ప్రజాశక్తి-కందుకూరు: రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు నిర్వహించాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరారు.రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నియోజకవర్గం లోని అన్ని మండలాల తహశీల్దార్‌లతో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రీ సర్వే పేరిట ఒక రైతు పొలం ఇంకొకరికి అసైన్ చేయడం, పొలం కొలతల్లో మార్పులు వంటి సమస్యల ద్వారా రైతుల్లో గందరగోళం నెలకొందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ సమస్య పరిష్కారం దిశగా ఈనెల 23వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కందుకూరు నియోజకవర్గంలో నిర్వహించే గ్రామ సభలలో అధికారులు అందరూ పాల్గొని సభల ద్వారా వచ్చిన అర్జీలను త్వరగతిన పరిష్కరించి రైతులకు మేలు జరిగేలా చూడాలని అధికారులను కోరారు.. నియోజకవర్గంలో కొన్ని మండలాల్లో ఇద్దరు రైతులు ఒకే సర్వే నెంబర్ తో అసైన్మెంట్ భూమిని కలిగి ఉన్నచో రెవెన్యూ రికార్డులను సక్రమంగా పరిశీలించి నిజమైన భూ హక్కుదారులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను సూచించారు. అన్ని మండలాలలో అసైన్మెంట్ భూముల సంబంధించిన రిజిస్టర్లు ఈనెల చివరికల్లా మండల రెవెన్యూ కార్యాలయాల్లో రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని సబ్ కలెక్టర్ ని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో అన్ని మండలాల తాసీల్దార్‌లు, రెవెన్యూ ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఏ

శాస్త్రీయ విద్యా విధానాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు: విద్యార్థుల శాస్త్రీయ విద్యా విధానం వెలుగులో ముందుకు సాగాలని అందుకోసం పోరాడుతున్న పిడిఎస్‌యు లాంటి సంస్థలకు అండగా నిలవాలని టిఆర్ఆర్ కళాశాల లెక్చరర్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఏర్పడి 50 ఏళ్ల అవుతున్న సందర్భంగా అక్టోబర్ 24న హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటిలో, నవంబర్ 5న విజయవాడ నగరంలోని ఎన్ వి కే విజ్ఞాన కేంద్రంలో జరుగు సభలకు సంబంధించి ఆయన గోడపత్రి కలను స్థానిక టీఆర్ఆర్ కళాశాలలో విడుదల చేశారు.డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 50 ఏళ్ల నుంచి పిడిఎస్‌యూ అనేక సమస్యల మీద పోరాటం చేసిందన్నారు.కార్యక్రమంలో జాన్,దాసు,సురేష్, వంశీ, మానస విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పలుచోట్ల పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని పలుకూరు , మహాదేవపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. రాము మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులకు కావాలసిన శనగ విత్తనాలను పంపిణీ చేయుటకు కాక్ 2 రకం పూర్తి ఖరీదు రూ. 12100 ,25శాతం రాయితీ మినహా రైతు కట్టవలసినది రూ. 9075 అని, జె జి 11రకం పూర్తి ఖరీదు రూ 9400 కాగ 25శాతం రాయితీ పోను రైతు కట్టాలని రూ. 7050 అని తెలిపారు. కాక్ 2 రకం 1800 క్వింటాళ్ళు , జె జి 11 రకం 5 క్వింటాళ్ళు మండలానికి మంజూరయ్యాయని , కావున రైతులు మీ రైతు సేవా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో పలుకూరు గ్రామ ఉద్యాన సహాయకురాలు ఐ.బ్రహ్మణి, మహాదేవపురం గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ నసీర్‌బాషా, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

అష్ఫాఖుల్లా ఖాన్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-నెల్లూరు: అష్ఫాఖుల్లా ఖాన్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ అన్నారు. మంగళవారం బాలాజీ నగర్ లోని ఆవాజ్ జిల్లా కార్యాలయంలో అష్ఫాఖుల్లా ఖాన్ 124వ జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా అష్ఫాఖుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించి బ్రిటిష్ వలస పాలకులపై విప్లవించి అమరులైన ఒకరు అష్ఫాఖుల్లాఖాన్ ఆశయాల సాధన కోసం భావితరాలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందదన్నారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హర్ష, ఆర్టీసీ రైటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సుబ్రహ్మణ్యం, ఆవాజ్ నెల్లూరు నగర అధ్యక్షుడు షేక్ ఫయాజ్, నగర కమిటీ సభ్యులు షేక్ రియాజ్, అక్బర్ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఆవాజ్ నాయకులు

ఎరువులు, విత్తనాలు సిద్ధం చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు: వ్యవసాయ సీజన్ లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్నందున రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు పురుగుమందులు కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో రైతుల భూములకు సంబంధించి మట్టి నమూనా పరీక్షలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులు పండించే పంటలకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర కంపెనీలతో అనుసంధానం చేసుకుని వారికి చేరువ చేయాలని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాల మేరకు రైతుల భూములకు సంబంధించి ఈక్రాప్ నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి, పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి ,జిల్లామార్కెటింగ్ శాఖ అధికారి అనిత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మున్సిపల్ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఎక్కువగా ఉందని, అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించి సబ్జెక్టు టీచర్ల కొరత ను తీర్చాలంటూ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ జిల్లా కమిటీ నిరసన కార్యక్రమం చేపట్టింది. మంగళవారం నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి హాజరైన యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవ కోటేశ్వరరావు మాట్లాడుతూ అన్ని మేనేజ్మెంట్లలో పండిట్ పిఇటి పోస్టులు అప్ గ్రేడ్ అయ్యాయని,కానీ మున్సిపల్ పాఠశా లలో కాలేదన్నారు. అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు హెచ్ఎం,అర్బన్ ఎంఇఒ ప్రమోషన్ లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివి.శేషులు, ఎం.సి అచ్చయ్య మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, బదిలీలు వెంటనే చేపట్టాలని, నాన్ టీచింగ్ సిబ్బందిని నియ మించాలని అవసరం ఉన్న పాఠశాలలకి సబ్జెక్టు టీచర్ అని పని సర్దుబాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. పై సమస్యల పరి ష్కారం కాకపోతే ఈనెల 24 వ తేదీన డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎ. మురళీధర్ రావు,జిల్లా కార్యదర్శులు కె. నాగిరెడ్డి, ఎన్. సురేంద్రబాబు, ఎన్. మధుసూదన్ రావు, ఎస్‌కె ఖాజావలి, నెల్లూరు ప్రాంతీయ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. సీనయ్య, ఎస్‌కె. రియాజ్, భాస్కర్ రెడ్డి,ఎస్. సుబ్రహ్మణ్యం,కె.ఎస్. ప్రసాద్, వెంకటేశ్వర్లు, అమర్నాథ్ శశి కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావు

పొగాకు సాగు చేయండి

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు వేలం కేంద్రం - 1 నందు 2023 - 24 పంట కాలానికి పొగాకు ఆకు, సూర వేలం ప్రక్రియ ముగింపు సందర్భంగా పొగాకు రైతులు విజయోత్సవ సభ నిర్వహించియున్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పొగాకు బోర్డు ఇడి అద్దంకి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు, పొగాకు బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్ , ప్రొడక్షన్ మేనేజర్ , రీజినల్ మేనేజర్ ఇన్చార్జి ఎం.కృష్ణ శ్రీ, సిటిఆ ర్ఐ హెడ్ అనురాధ , బోడపటి బ్రహ్మయ్య, పొగాకు బోర్డు మెంబర్ ప్రవీణ్ కుమార్ , రామాంజ నేయులు, పొగాకు బోర్డు మాజీ రీజినల్ మేనేజర్ గూడూరి ఉమ మహేశ్వర రావు , వేలం నిర్వహణాధికారి కిరణ్ , పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ పొగాకు బోర్డు అనుమతి మేరకే పొగాకు సాగు చేసి నాణ్యమైన పొగాకు పండించి మంచి లాభాలు పొందాలని కోరారు.

ఆలయం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు: గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామ బస్టాండు వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పంచముఖ ప్రసన్న అంజనేయ స్వామి వారి ఆలయం నిర్మాణం కోసం కందు కూరు కు చెందిన జి ఎస్ ఎన్ కన్స్ట్రక్షన్స్ అదినేత గుండవరపు నరసింహారావు భార్య శారద 50 బస్తాల సిమెంటు కు 16, వేల రూపాయలు విరాళం ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు కు చెక్కు అందజేశారు. మరికొంతమంది దాతలు ముందుకు రావాలని పలువురు కోరారు

25న జాబ్ మేళా

ప్రజాశక్తి-కందుకూరు: ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తం గా ఈనెల 25 తేదీన కందుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె మస్తానయ్య తెలిపారు. ఈ జాబ్ మేళాలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైకిన్,ఇనోవా సోరో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించెదరు. నిరుద్యోగ యువత అందరూ ఈ జాబ్ మేళా లో పాల్గొని ఈ సదవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎపిఎస్ఎస్‌డిసి జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ షేక్. అబ్దుల్ ఖయూమ్, జిల్లా ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ విజయ్ కుమార్ , సీడాప్ జెడి ఎం.హైమావతి ప్రభుత్వ పాలిటెక్నిక్, కందుకూరు ప్రిన్సిపల్ .కె. మస్తానయ్య తెలియజేశారు. జాబ్ మేళా లో పాల్గొని యువతీ,యువకులు.ఆధార్ కార్డు జిరాక్స్, బయోడేటా తీసుకురావలెను. వివరాలకు ఫోన్ నెంబర్:- 9848050543,6301543185, సంప్రదించగలరు

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

ప్రజాశక్తి-గుడ్లూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనంలో రుచికరమైన ఆహారం సరఫరా చేయాలని ఎంఇఒ గోవర్ధన్ అన్నారు. గుడ్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పై మంగళవారం తనిఖీలు నిర్వహించారు. పాఠశాలకు వస్తున్న విద్యార్థులు అందరూ మధ్యాహ్నం భోజనం తినేటట్లు చూడాలని కుకింగ్ ఏజెంట్లని ఆదేశించారు. తనిఖీలు ప్రస్తుతం తయారుచేసిన భోజనం తిని చూసి పరిశీలించిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు.

పోరాటాలు తీవ్రతరం:సిపిఎం

ప్రజాసమస్యల పరిష్కారం కోసం

మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు

ప్రజాశక్తి-నెల్లూరు: నూతనంగా ఎన్నికైన సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజాసమస్యల పరిష్కారానికి తమతో కలిసి వచ్చే రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు, మేధావుల సహకారంతో ఉద్యమాలు, పోరాటాలు మరింత తీవ్రతరం చేస్తామని సిపిఎం నగర కమిటీ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం బాలాజీనగర్ ప్రాంతంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో నూతనంగా ఎన్నికైన సిపిఎం నగర కమిటీ సభ్యులు విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం నగర కమిటీ కార్యదర్శిగా ఎన్నికైన కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సిపిఎం నగర 25వ మహాసభల్లో ఐదుగురితో నగర కార్యదర్శి వర్గం, 21 మందితో నూతన నగర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైందన్నారు. నగర నూతన కార్యదర్శిగా తనతో కలిపి జి.నాగేశ్వరరావు, షేక్ మస్తాన్‌బీ, పి సూర్యనారాయణ, ఆర్ శ్రీనివాసులను నగర కార్యదర్శి వర్గ సభ్యులుగా వ్యవహరిస్తారన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన మహాసభల్లో నగర నియోజకవర్గ పరిధిలో పలు ప్రజా సమస్యలపై సుదీర్ఘమైన చర్చలు జరిగాయన్నారు. ఆ సమస్యల పరిష్కా రానికి సంబంధించి 24 అంశాలపై తీర్మానం చేసుకున్నామన్నారు. వాటిల్లో ముఖ్యంగా పేదలు, మధ్య తరగతి ప్రజలు నివసించే ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ సౌకర్యం కలిగిన పట్టాల కోసం భవిష్యత్తులో పోరాడుతామని తెలిపారు. పెన్నా బ్యారేజ్ కి దిగు వైపు ఎగువ వైపున పొర్లు కట్టల పటిష్ట నిర్మాణం కోసం పోరాటం చేస్తామన్నారు. మీడియా మిత్రులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. సిపిఎం నగర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యుడు జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సిటీ పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్లో, ప్రభుత్వ స్కూల్లు, కాలేజీల్లో సరిపడా సిబ్బందిని నియమించి నాణ్యమైన విద్య వైద్యం అందించేందుకు పోరాటం చేస్తామని తెలిపారు.నగరంలో మౌలిక సదుపాయాలైన మంచినీటి సరఫరా పారి శుద్ధ్యం, దోమలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వీధిలైట్లు తదితర సమస్యలపై భవిష్యత్తులో పోరాటం చేయాలని తీర్మానిం చడం జరిగిందన్నారు..సిపిఎం నగర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యురాలు షేక్ మస్తాన్‌బీ మాట్లాడుతూ నూతన మద్యం పాలసీ పేరుతో నారావారి పాలసీని తీసుకువచ్చి మద్యాన్ని ఏరులై పారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని దీనికి వ్యతిరేకంగా భవిష్యత్తులో ఉద్యమించాలని మహాసభ తీర్మానించిం దన్నారు. భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో ప్రజా ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. చివరగా సిపిఎం నగర నూతన కమిటీ పేర్లను ప్రకటించారు.

సిపిఎం నగర నూతన కమిటీ

సిపిఎం నగర కమిటీ నూతన కార్యదర్శిగా కత్తి శ్రీనివాసులు, కార్యదర్శి వర్గ సభ్యులుగా జి.నాగేశ్వం ర్రావు, షేక్ మస్తాన్‌బీ, పి.సూర్యనా రాయణ, ఆర్.శ్రీనివాసులు, కమిటీ సభ్యులుగా బి.పి.నరసింహా, మూలం ప్రసాద్, కత్తి పద్మ, ఎన్.వి.సుబ్బమ్మ, అత్తిమూరు శ్రీనివాసులు, షేక్ రషీద్, కె.వి. రమణారెడ్డి, ఎం.చిరంజీవి, కే. ఏమేలు, కే చెంగయ్య, పి. వేణు, అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి, షేక్ జాఫర్ అలీ, ఆవుల పెంచలయ్య, షేక్ ఫయాజ్ వ్యవహరిస్తారని, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పి.చంద్రారెడ్డిని నూతన కమిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నికైనట్లు మహాసభలో ప్రకటించినట్లు తెలిపారు.

భూసేకరణపై త్వరితగతిన చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల భూసేకరణ విషయంలో త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ విషయమై జాయింట్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా లోని ఎన్ హెచ్ ఎ ఐ , రైల్వే, ఆర్‌బి బి లు, ఆర్ అండ్ బి రోడ్లు, ఎ పి ఐ ఐ సి, మెగా ఇండస్ట్రియల్ హబ్ మొదలైన ప్రాజెక్టుల కు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా అవార్డు చేసిన భూములకు సంబంధించి పొజిషన్ పూర్తయి, చెల్లింపులు జరగని వారి విషయంలో ఎన్ హెచ్ యాక్ట్ లోని సెక్షన్ 3 లోని నిబంధనల ప్రకారం వారికి నోటీసులు అందజేసి ఆయా మొత్తాలను సివిల్ కోర్టులో డిపాజిట్ చేయాలన్నారు. సమావేశంలో నెల్లూరు , ఆత్మకూరు ఆర్‌డిఒలు నాగ సంతోష్, అనూష, పావని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, వివిధ ప్రాజెక్టుల అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.



/ మాట్లాడుతున్న జెసి కొల్లాబత్తుల కార్తీక్

24, 41 డివిజన్ల సిపిఎం మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24, 41 డివిజన్ ప్రాంతంలోని సిపిఎం కార్యాలయాల్లో మహాసభను మంగళవారం నిర్వహించారు. 24వ డివిజన్‌లో ఆర్‌డిటి కాలనీ సిపిఎం శాఖ మొదటి మహాసభ ను సుందరయ్య కాలనీ ప్రాంతంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి భవన్‌లో నిర్వహించారు. మహాసభ అనంతరం ఆర్‌డిటి కాలనీ సిపిఎం శాఖ కార్యదర్శిగా కె.ముక్కెంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్, రూరల్ కమిటీ సభ్యులు వీర్ల శ్రీనివాసులు, శాఖ సభ్యులు పాల్గొన్నారు. 41వ డివిజన్ సిపిఎం శాఖ మహాసభ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఎం.బాలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ శాఖ మహాసభ కు పరిశీలకులుగా రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్, రూరల్ కమిటీ సభ్యులు ఈ.ఎస్.బాబు, ఎస్కె శంషాద్ పాల్గొన్నారు. 41వ డివిజన్ శాఖ నూతన కార్యదర్శిగా జయప్రకాష్ శాఖ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ శాఖ మహాసభలో సిపిఎం సీనియర్ నాయకులు ఎం.బాలయ్య, ఎస్.కె వజీర్, మస్తానయ్య, శరవణ, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

వర్షాల రాకతో పంటలకు సమృద్ధిగా నీరు

ప్రజాశక్తి-కావలి

వర్షాల రాకతో పంటలకు సమృద్ధిగా నీరు లభించిందని, రైతులు ఇక పంటలు వేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన రామరాజ్యాన్ని తలపిస్తుందని, వర్షాలు సమృద్ధిగా కురుస్తూ, పాడి పంటలతో సస్యశ్యామలం కానుందని తెలిపారు. పూడుకుపోయిన పంట కాలువలు, తెగిపోయిన కాలువల అన్నింటిని కూడా ఇటీవల మరమ్మతులు చేయించామన్నారు. అన్ని చెరువుల జలకళను సంతరించుకున్నాయని, త్వరలో ఐఏబి మీటింగ్ ఏర్పాటు చేయమని కలెక్టర్‌తో మాట్లాడినట్లు తెలిపారు. ఐఏబి మీటింగ్ పెట్టి, కావలి కాలువకు నీళ్ళు వదిలే కార్యక్రమం కూడా చేపట్టనున్నామని తెలిపారు. అందరూ పంటలు పండించుకుని విధంగా సాగునీరు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశిస్తే పాటించడానికి ఎల్లప్పుడూ సిద్ధమని ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. పార్టీలో వైసిపి నాయకులను చేర్చుకుంటారా.. అన్న విలేకరుల ప్రశ్నకు ఎంఎల్ఎ బదులిస్తూ.. ఒక సైనికుడిలా పార్టీ పనిచేసే వారిని తమ అధినాయకుడు చంద్రబాబు పార్టీలో చేర్చుకోమని ఆదేశిస్తే ఆయన చెప్పిన విధంగా నడుచుకుంటామని, ఆయన ఆదేశాలను పాటిస్తామన్నారు. ప్రస్తుతానికి కావలి నియోజకవర్గంలో ఎవరినీ చేర్చుకోమని బాబు తమకు చెప్పలేదని తెలిపారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కావలి : దివ్యాంగుల కాలనీలో కావలి రోటరీక్లబ్ వారు 30మంది దివ్యాంగులకు మంగళవారం నిత్యావసర వస్తువుల కిట్లను వితరణగా అందజేశారు. దివ్యాంగుల నాయకుడు మందడ వెంకటరావు కోరిక మేరకు కాలనీలో నిండుగా నీరు చేరడం వల్ల ఇబ్బంది పడుతున్నామని నిత్యావసర సరకులు లేక ఏదైనాసాయం చేయుదని అడగగా, వారు వెంటనే స్పందించి సుమారు రూ.100 విలువ కలిగిన కిట్టు అందులో ఒకరగ్గు, ఒక చీర, ఒక లుంగీ, ఒక టవలు, అందించారు. ఎప్పుడైనా విపత్కర పరిస్థితుల్లో తాము సహాయం చేయడానికి రోటరీక్లబ్ సిద్ధంగా ఉంటుందని ప్రెసిడెంట్ స్వర్ణలత మేడం, రోటరీ డాక్టర్ కె.మాధవరెడ్డి, కె.గోపిక్రిష్ణ, ఎన్.రవికుమార్ మాట్లాడారు. ఇంకా రోటేరియన్స్ కె.హరి నారపరెడ్డి, ఎం.వి.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ

ప్రజాశక్తి-సంగం : మండలంలోని వడ్డెపాలెం సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా రెండు బైకులు ఢీ కొనడంతో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. రోడ్డు ప్రమాద సమాచారం అందుకున్న ఎస్ఐ రాజేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆటోలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ అశోక్‌కుమార్ క్షతగాత్రులకు చికిత్స చేశారు.

పారిశుద్ధ్య పనులు నిర్వహించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఒ జకాక్ ప్రవీణ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తప్పనిసరిగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, తాగు నీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని, ప్రతిరోజు తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని వాటి వివరాలు పిఆర్ వన్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ట్యాంకుల క్లీనింగ్ చేయాలని తెలియజేశారు.

ముంగమూరులో గ్రామసభ

ప్రజాశక్తి-ఉలవపాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే గ్రామసభ కార్యక్రమాన్ని మండలంలోని ముంగమూరు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం తహశీల్దార్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సురేష్‌బాబు మాట్లాడుతూ భూ రీసర్వే కార్యక్రమంలో భూమికి సంబంధించిన పలు సమస్యలు వాటి పరిష్కారాలపై భూ రీసర్వే గ్రామసభ కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించవచ్చని రెవెన్యూ అధికారులు పునిచేస్తున్నారని, గ్రామసభలో భూ సమస్యలపై వచ్చిన రైతులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరితగతిన భూ సమస్యలు పరిష్కరించడమే చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు గీత, ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒ తనిఖీలు

ప్రజాశక్తి-కావలి : డ్రాప్ అవుట్, అపార్ అడిషన్లు కెరిన్ గార్డెన్, టీవ్ టూర్, ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ అనే అంశాలపై పలు పాఠశాలలను ఎంఇఒ-1 బండి గోవిందయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మానస హోటు పక్కనగల 8వ వార్డ్ హైస్కూలును, అడివిరెడ్డిగారి విశ్వోదయ బాలుర హైస్కూలు, విశ్వోదయ బాలికల హైస్కూళ్ళను సందర్శించి, ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లతో ముఖాముఖిగా మాట్లాడి, త్వరితగతిన పైన తెలుపబడిన అంశాలలో ఉన్న లోటుపాట్లను త్వరగా పూర్తిచేయాలని వారిని ఆదేశించారు.

టిడిపి సభ్యత్వం కుటుంబానికే భరోసా..

- మండల కన్వీనర్ చంద్ర మధుసూదనరావు

ప్రజాశక్తి-వరికుంటపాడు : టిడిపి సభ్యత్వం నమోదు అంటే అది కేవలం గుర్తింపు కార్డు మాత్రమే కాదని ఒక కుటుంబానికి భరోసా లాంటిది అని మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు అన్నారు. బుధవారం వింజమూరులోని బొమ్మిరెడ్డి చెరువు వద్ద ఎంఎల్ఏ కార్యాలయంలో మండలంలోని బూత్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులకు పార్టీ సభ్యత్వ నమోదు శిక్షణ ఉంటుందని అన్నారు.శిక్షణకు వీరు హాజరు కావాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపిలో రూ.100తో సభ్యత్వం తీసుకుంటే రెండేళ్ల పాటు రెండు లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉండేదని కానీ ఇప్పుడు అదే బీమా ఐదు లక్షల వరకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించే అంశంపై 18న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చారన్నారు. కుటుంబం పెద్దకు అనుకోకుండా ప్రమాదం జరిగితే వారి పిల్లల చదువులు, ఉద్యోగాలు ఎంటిఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నారన్నారు. సభ్యత్వాన్ని ప్రతిఒక్క టిడిపి నాయకులు, కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పథకాలపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్రప్రభుత్వం పేదల భద్రత కోసం అమలుచేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన, జీవనజ్యోతి బీమా పథకాలను ప్రజల్లో విస్తతంగా తీసుకెళ్లేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ ఆనంద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. డిపిఒ శ్రీధర్‌రెడ్డి, మెప్మా పీడీ రవీంద్ర, మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

నివాసాల మధ్య
మద్యం అమ్మకాలు దుర్మార్గం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

నివాసిత గృహాల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టివివి ప్రసాద్ అన్నారు. మంగళవారం ఇందుకూరుపేటలోని మద్యం దుకాణం వద్ద స్థానికులతో కలిసి ధర్నా చేపట్టారు. జనవాసాల మధ్య మద్యం అమ్మకాలు వార్డంటూ నినాదాలు చేస్తూ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలతో కలిసి డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ ఇందుకూరుపేటలో జనావాసాల మధ్య మద్యం దుకాణం పెట్టడం సరికాదన్నారు. అదేవిధంగా ఆదెమ్మ సత్రం వద్ద పాఠశాల

నిరసన చేపడుతున్న సిపిఎం నాయకులు

పక్కనే మద్యం దుకాణం ఏర్పాటు చేయడం బాధాకరమన్నారు. కనీసం నియమ నిబంధనలు పాటించకుండా మద్యం దుకాణదారులు గుడి, బడి అనే తారతమ్యం లేకుండా ఇళ్ల మధ్యలోనే మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడం దుర్మార్గమైన దుస్థితి అని పేర్కొన్నారు. నిత్యం మహిళలు పిల్లలతో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో మద్యం షాపులు ఏర్పాటు చేసి లాభాలు ఆర్జించాలనేది సమంజసం కాదన్నారు. గత రెండు రోజులుగా మద్యం షాపు వద్దంటూ నిరసన చేపట్టిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. మద్యం షాపు ఆపకపోతే తీవ్రంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఒక మహిళా ఎంఎల్ఏగా మహిళలు, పిల్లలు ఉండే ఈ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయకుండా చూడాలన్నారు. సంబంధిత అధికారులు ఈ దుర్మార్గ చర్యలను ఆపాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మైపాటి కోటేశ్వరరావు, తిక్కవరపు ప్రభాకర్ రెడ్డి, చానీబాషా, మనోహన్, స్థానికులు పాల్గొన్నారు.

కొమురం భీమ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి-కావలి

ఆదివాసీల హక్కుల కోసం పోరాడి ఆదివాసీల ఆరాధ్య దైవంగా నిలిచిన కొమురం భీమ్‌ని స్ఫూర్తిగా తీసుకొని, గిరిజన సంక్షేమం కోసం పాటుపడాలని సామాజిక ఉద్యమ కార్యకర్త మాలకొండారెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని వెంగళ రావు నగర్ ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో త్యాగశీల గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మరో అతిథి రాష్ట్ర యానాది సంఘాల మహాకూటమి ఉపాధ్యక్షులు జయంపు కనకయ్య మాట్లాడుతూ గిరిజన జాతి కోసం పోరాటానికి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన కొమురం భీమ్ ఆలోచని మహనీయుడు నేటితరం అవగాహన చేసుకుని గిరిజన హక్కుల వారి సంక్షేమం కోసం గిరిజన ప్రతినిధులు పోరాడాలని, గిరిజన జాతిని అభివృద్ధి బాటలో

కొమురం భీమ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పయనింపు చేయాలని కోరారు. ఇదేరోజున పీడిత ప్రజల పక్షపాతి ఐ.ఎ.ఎస్.లకు ఆదర్శ ప్రాయుడు ఎస్.ఆర్. శంకరన్‌ను ఈ సందర్భంగా వారిని కూడా స్మరించుకున్నారు. కార్యక్రమానికి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ఈశ్వరమ్మ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.కిషోర్, ఎస్ సుగుణ, పీజీ కళ్యాణి, జి సురేష్, జి సురేష్, జి రత్నకుమారి, విద్యార్థులు పాల్గొని కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు.

గిరిజనులకు చేతిపంపును ఏర్పాటు చేసిన ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి

చేతి పంపు ఏర్పాటు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : మండలంలోని అప్పారావుపాలెం గ్రామ గిరిజన కాలనీ వాసుల కోసం మండల పరిషత్ అధ్యక్షుడు కేత వేణు గోపాల్ రెడ్డి తన ఎంపిపి నిధులతో చేతిపంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసంపూర్తిగా ఉన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. టిడిపి నాయకులు షేక్.మస్తాన్ వలీ, హొసెంగ్ ఎఇ శరత్, సచివాలయఉద్యోగి అబ్దుల్ రవూఫ్, తదితరులున్నారు.

జిల్లా కోర్టు భవనంలో పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు : స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని జిల్లా జడ్జి యామిని మంగళవారం పరిశీలించారు. శిథిలావస్థకు చేరుకున్న కోర్టు భవనంలో కార్యకలాపాలు నిర్వహించడం కష్టతరంగా ఉందనీ మరొక ప్రభుత్వ కార్యాలయంలోకి తరలించి నూతనంగా భవనాన్ని నిర్మించాలని న్యాయాధికారి చైతన్య కోరారు. జిల్లా జడ్జీ యామిని, ఇందిర క్రాంతిపథం, స్త్రీశిశుసంక్షేమ కార్యాలయం కెవిఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల భవనాలను పరిశీలించారు. ఆమెవెంట జూనియర్ సివిల్ జడ్జీ కాత్యాయనీ, శివ నమర్త, ఆర్‌డిఒ నాగ సంతోషి అనూష, కోర్టు సిబ్బంది తదితరులున్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని నల్లబోతులవారిపల్లి గ్రామంలో పిఎం కిసాన్ సమస్యల పరిష్కారానికి వ్యవసాయ సిబ్బందితో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం తూర్పు బోయమడుగుల, కాంచెరువు గ్రామాలలో రైతు సదస్సులు నిర్వహించి పంటలలో చేపట్టాల్సిన పలు యాజమాన్య పద్ధతులను వివరించి పంట పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆదిత్య, పవన్, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల, పడమటి కంభంపాడు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సోమశిలలో సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య, అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిశ్రీధర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఉప్పల విజయ్‌కుమార్, విఎఎలు కీర్తన, సుబ్బయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని అల్లంపాడు, చినమాచనూరు గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి రామమోహన్ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మినుము, కంది పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల అధికారులు ఎఇఒ వెంకటేశ్వర్లు, విఎఎ పవన్‌కళ్యాణ్, ఎఎంసి మునీంద్ర, ఖాదర్‌పూర్ సర్పంచ్ అన్నవరపు కృష్ణారెడ్డి, అన్నవరపు నారాయణరెడ్డి, శ్రీకాంత్, శ్రీహరి, హరి, గూడల శ్రీనివాసులు, ఎస్‌కె ఖాజా హుస్సేన్, రామకృష్ణారెడ్డి, శ్రీను, చెన్న కృష్ణయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : వ్యవసాయంలో రైతులు విత్తన శుద్ధి పాటించాలని తద్వారా తొలిదశలో సోకే తెగుళ్ల తట్టుకునే శక్తి ఉంటుందని కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.సుజాత తెలిపారు. ఆమె మంగళవారం కొడవలూరు మండలం ఆలూరుపాడు, రామన్నపాలెం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ ఎస్ లక్ష్మి, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ అధికారి ఎ.అనూష, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కె.పృథ్వీ, బి.నిహారిక, విలేజి అసిస్టెంట్లు పి.హరినాథ్, సుప్రియ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని ఊటుకూరు అన్నారెడ్డిపాలెం గ్రామాలలో మంగళవారం వ్యవసాయ అధికారి పి.వెంకటకృష్ణయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ రైతులకు సేవా కేంద్రాలలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో విఎఎలు కామాక్షి, ప్రవీణ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

31లోగా ఓటరు జాబితా తయారు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ మొదలైనందున రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమిష్టిగా కృషి చేసి ఈ నెల 31 నాటికి ఓటరు జాబితా తయారు చేయాలని కలెక్టర్ ఒ. ఆనంద్ కోరారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్ నుంచి రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, మ్యూటేషన్లు, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, ఉపాధిహామీ పనిదినాల పెంపు, హౌసింగ్ తదితర అంశాలపై సబ్‌కలెక్టర్లు, ఆర్‌డిఒలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీఓలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, డిఆర్ఒ లవన్న, డిఎంఅండ్‌హెచ్ఒ పెంచలయ్య, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, హౌసింగ్ పీడీ దయాకర్, పరిశ్రమల శాఖ జిఎం మారుతీ ప్రసాద్ పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు తప్పనిసరి

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలోని ప్రతి గర్భిణులను గుర్తించి త్వరిత గతిన నమోదు చేయాలని, అన్ని రకాల పరీక్షలు తప్పని సరిగా చేయాలని, వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు ఎం.పెంచలయ్య అధ్యక్షతన "మాతా శిశు మరణాల సబ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిజిహెచ్ గైనిక్ విభాగం హెచ్ఒడి డాక్టరు గీతాలక్ష్మి ఏసిఎస్ఆర్ మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టరు వి.విజయలక్ష్మి డిఐఒ డాక్టరు ఏ.ఉమామహేశ్వరి, జిజిహెచ్ పిడియాట్రీషన్స్ డాక్టరు సింధు, డాక్టరు సంధ్య, డాక్టరు పి ఎల్ దయాకర్ పిఓ (ఎఫ్ పి సి), డాక్టరు ఎం రమేష్ డిపిఎంఓ, కె కనకరత్నం డెమో, గ్రజి మంజుల డిపిహెచ్ఎన్ఓ, రమేష్, ఎఎస్ఓ వైద్యాధికారులు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో పోలీస్ స్టేషన్‌లో మంగళవారం భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా ఎస్‌పి ఆదేశాలతో ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ సిఐ గంగాధర్ రావు, ఎస్ఐలు జిలాని, సాయి ఇతర సిబ్బంది కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో డివిజన్‌లోని పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, పట్టణంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, పట్టణ యువకులు, ఆటో వర్కర్స్, ఎన్‌జిఒ సంఘ నేతలు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు భారీగా పాల్గొని రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి వేణుగోపాల్ మాట్లాడుతూ రక్తదానం ద్వారా రక్తాన్ని అందించేవారు రియల్ హీరోగా వర్ణించారు. ఆపద సమయంలో ప్రాణదానంగా ఈ రక్తదానం ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు. ఆత్మకూర్ సిఐ గంగాధర్ ఎస్ఐ జిలాని అనంతసాగరం, మర్రిపాడు ఎస్ఐలు సూర్య ప్రకాష్ రెడ్డి, శ్రీనివాసులు, సర్కిల్ పరిధిలోని కానిస్టేబుల్స్, విద్యార్థులు, రక్తదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి,

పోలీస్ స్టేషన్‌లో రక్తదాన చేస్తున్న దృశ్యం

ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్ర వెంకట సుబ్బానాయుడు, పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు చల్ల రవికుమార్ రెడ్డి, యువ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు పెంచల చౌదరి, కేత విజయభాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, మాదాల శ్రీనివాసులు నాయుడు, మాజీ కౌన్సిలర్ రేష్మ, రబ్బాని, తోడేటి వెంకటయ్య, దండు ప్రవీణ్, తాటిపర్తి పెంచలయ్య, వంటేరు మల్లికార్జున, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వాగాల శ్రీహరి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

ప్రజాశక్తి-సంగం : పెరమల్ సమీపంలో ఆత్మకూరు నుండి నెల్లూరుకు వెళుతున్న కారు అదుపుతప్పి పొలాలకు దూసుకెళ్లింది. కార్లో ఉన్న వారికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

డాక్యుమెంట్ పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు నగరం, కొండాయపాలెం గేట్, రవీంద్ర నగర్‌కు చెందిన **వంగవరుగు సుధాకర్ రెడ్డి,** తండ్రి **మాలకొండా రెడ్డి** (లేట్) కి సంబంధించిన పొలం అనంతసాగరరం మండలం బొమ్మ వరం గ్రామంలో **సర్వే నెం:15 లో ఎ 2.86 1/2 సెం॥, సర్వే నెం:16 లో ఎ 2.07 సెం॥లకు** సంబంధించిన పొలం డాక్యుమెంట్లు పోయినవి. పొలం **డాక్యుమెంట్ నెం: 4664/2014** గల పొలం డాక్యుమెంట్ నెల్లూరు నుండి కడప బస్సులో అనంతసాగరం మండలం బొమ్మవరం గ్రామానికి వస్తుండగా మర్రిపాడులో భోజనానికి ఆగినప్పుడు పొలానికి సంబంధించిన డాక్యుమెంటు పోయినది ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

ఇట్లు
వంగవరుగు సుధాకర్ రెడ్డి,
తండ్రి **మాలకొండా రెడ్డి** (లేట్)
డోర్ నెం:24-2-1751, రవీంద్ర నగర్,
కొండాయపాలెం గేట్ నెల్లూరు నగరం.
సెల్ : **9515167199**

మహారాజశ్రీ నెల్లూరు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.No.874 / 2023
O.S.No.104 / 2023

1. బెల్లంకొండ జయమ్మ
మరియు ఇంకొకరు – పిటిషనర్స్ / వాదులు
Vs
1. బెల్లంకొండ వాణి
మరియు ఇంకొకరు – రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

నోటీసు

To,
R2.**బెల్లంకొండ గణేష్,** S/o **బెల్లంకొండ చిన్నయ్య,** R/o. D.No.2-16, S.T. Colony, పద్మావతిపురం, నరసింగపురం గ్రామం, చంద్రగిరి మండలం, తిరుపతి జిల్లా.
R3.**బెల్లంకొండ జయలక్ష్మి,** S/o **యం.రాజా,** R/o. D.No.2-16, S.T. Colony, పద్మావతిపురం, నరసింగపురం గ్రామం, చంద్రగిరి మండలం, తిరుపతి జిల్లా.

పై తెలిపిన పిటిషనర్లు మీ మరియు ఇతరుల మీద పై నెంబరు I.A. ను టెంపరరీ ఇన్‌జంక్షన్ ఉత్తర్వులు కోరుతూ పై నెంబరు కేసులో పై వారి కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు I.A. మీ నోటీసుకు గాను **తే29-10-2024** దికి వాయిదా అయి ఉన్నది. కావున సదరు తేదిన మీరు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ పై వారి కోర్టులో **ఉదయం 10.30 గంటలకు** పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

యస్.శ్రీనివాసమూర్తి, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనర్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

అష్ఫాఖుల్లా ఖాన్ జయంతి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు అష్ఫాఖుల్లాఖాన్ 124వ జయంతిని నిర్వహించారు. మొదట ఆవాజ్ కమిటీ సభ్యులు అష్ఫఖుల్లా ఖాన్ చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌డి ఇఫ్తిఖర్, ఎస్‌కె సలీంలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులలో అష్ఫాఖుల్లాఖాన్ ఒకరు అన్నారు. ముఖ్యంగా వక్ఫ్‌బోర్డు చట్ట సవరణకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. వక్ఫ్‌బోర్డు చట్ట సవరణ వల్ల గతంలో అనేకమంది రాజులు, జమీన్ దారులు, దాతలు మసీదులకు, మద్రాసాలకు, దర్గాలకు ఇచ్చిన భూములను ప్రభుత్వం వెనక్కు తీసుకొనే పరిస్థితి ఉందన్నారు. దేశంలో కేవలం అదానీ, అంబానీలకు అవసరమైన వక్ఫ్‌బోర్డు భూములు మహా నగరాల, పట్టణాల మధ్యలో ఉండడం వల్ల ఆ భూములను తీసుకోవాలంటే వక్ఫ్‌బోర్డు చట్టం అడ్డం వస్తుందని, కనుక వక్ఫ్‌చట్ట సవరణ చేసి వక్ఫ్‌బోర్డ్ భూములను అదాని, అంబానీలకు ఇచ్చే ప్రయత్నం జరుగుతుందని, దానిని అందరూ కలిసికట్టుగా పోరాడి వక్ఫ్‌బోర్డు చట్టాన్ని మార్చకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు కింగ్ సుభాని, అన్వర్ బాషా, కరీం, సుఫియన్, మస్తాన్, బెల్దర్ సుభన్, తన్వీర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :

మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించి బ్రిటీష్ వలస పాలకులపై విప్లవించి అమరులైన యోధాగ్రేసులలో ఒకరు అష్ఫాఖుల్లాఖాన్ అని ఆవాజ్ నాయకులు ఎస్దాని అన్నారు. మంగళ వారం పట్టణంలోని మెయిన్ బజార్ ప్రాంగణంలో అష్ఫాఖుల్లా ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంటా లక్ష్మీపతి, ఎం.నాగేంద్ర, సాలారుద్దీన్, తదితరులు ఉన్నారు.

వైభవంగా గంధమహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని అనుమసముద్రం గ్రామంలో శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ నిజాముద్దీన్ ఔలియా వారి 13వ గంధ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గంధమహోత్సవాన్ని పురస్కరించుకొని, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కవ్వాలి నిర్వహించారు. ఈ కార్యక్రమం హజరత్ సూపివుద్దీన్, సూపిబాబా వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అన్నదాన కార్యక్రమంలో బాబా గారి భక్తులు పాల్గొని, తదనంతరం కవ్వాలి కార్యక్రమాన్ని తిలకించారు.

డాక్యుమెంట్ పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు నగరం, కొండాయపాలెం గేట్, రవీంద్ర నగర్‌కు చెందిన **వంగవరుగు పద్మావతి,** భర్త **వంగవరుగు సుధాకర్ రెడ్డి**కి సంబంధించిన పొలం అనంత సాగరం మండలం బొమ్మ వరం గ్రామంలో **సర్వే నెం: 14 లో ఎ 12.65 సెం॥లకు** సంబంధించిన పొలం డాక్యుమెంట్లు పోయినవి. పొలం **డాక్యుమెంట్ నెం: 4662/2014** గల పొలం డాక్యుమెంట్ నెల్లూరు నుండి కడప బస్సులో అనంత సాగరం మండలం బొమ్మవరం గ్రామానికి వస్తుండగా మర్రిపాడులో భోజనానికి ఆగినప్పుడు పొలానికి సంబంధించిన డాక్యుమెంటు పోయినది ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

ఇట్లు
వంగవరుగు పద్మావతి
భర్త **వంగవరుగు సుధాకర్ రెడ్డి**
డోర్ నెం:24-2-1751
రవీంద్ర నగర్, కొండాయపాలెం గేట్
నెల్లూరు నగరం. సెల్ : **9515167199**

డాక్యుమెంట్ పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు నగరం, లేక్యు కాలనీ, పొదలకూరు రోడ్డు కు చెందిన **వంగవరుగు శ్రీలక్ష్మి సుప్రజ,** భర్త **బొమ్మ నవీన్ కుమార్** కి సంబంధించిన పొలం అనంతసాగరరం మండలం బొమ్మ వరం గ్రామంలో **సర్వే నెం:15 లో ఎ 2.15 1/2 సెం॥ లకు** సంబంధించిన పొలం డాక్యుమెంట్లు పోయినవి. పొలం **డాక్యుమెంట్ నెం:4663/2014** గల పొలం డాక్యుమెంట్ నెల్లూరు నుండి కడప బస్సులో అనంతసాగరం మండలం బొమ్మవరం గ్రామానికి వస్తుండగా మర్రిపాడు లో భోజనానికి ఆగినప్పుడు పొలానికి సంబంధించిన డాక్యుమెంటు పోయినది ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

ఇట్లు
వంగవరుగు శ్రీ లక్ష్మి సుప్రజ
భర్త **బొమ్మ నవీన్ కుమార్**
డోర్ నెం:23-3-369,5 వ వీధి
లేక్యు కాలనీ, పొదలకూరు రోడ్డు నెల్లూరు నగరం.
సెల్: **9515167199**

కందుకూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No.790 / 2022

సయ్యద్ సత్తార్ బాషా - వాది
Vs
మంజుల మల్లిఖార్జున - ప్రతివాది

టు,
మంజుల మల్లిఖార్జున, తండ్రి **మాలకొండయ్య,** పరకొండపాడు గ్రామం, గుడ్లూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
అయ్యా,

పై నెంబరు దావా పరిహారం నీ నుంచి రాబట్టుటకు పై దావాలో నీపైన డిక్రీ రాయచేయుకోరి వాది పై దావా దాఖలు చేసినందుకు నీకు నోటీసు నిమిత్తం **తేది: 28-10-2024** న వాయిదా వేయబడివున్నది. కావున పై తేది **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట నీవు గానీ, నీ తరపున నీ ప్లీడరు గానీ హాజరై నీ తాలూకు సంజాయిషీ తెలుపుకొనవలసినది. లేనియెడల పై దావా నీ పరోక్షమందు తీర్మానింతురు.

కె.రాజశేఖర్ రెడ్డి
వాది ప్లీడరు గారు, కందుకూరు.

In The Court of The Principal Senior Civil Judge : Nellore

S.O.P.No. 54 / 2024

Chintha Pavani - Pititioner
Vs
The Manager,
The Nellore Co-Operative Urban Bank Ltd., No.2319, Near H.16/1245, Ganthi Nagar, Nellore-524001. (RBI Licens No.UBD AP953P) - Respondent

జనరల్ నోటీసు

పై నెంబరు గల పిటిషన్‌లో పిటిషనరు తండ్రి గారైన లేట్ చింతా శ్రీనివాసులు గారు మరియు తల్లి గారైన లేట్ చింతా శైలజ గారు మరణించినందున ఆయన పేరుతో ఉన్న నెల్లూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్‌లో ఉన్న ఫిక్సిడ్ డిపాజిట్‌లు మొత్తము ను పొందుటకు పై పిటిషనరును వారసురాలుగా నిర్ణయించి వారసత్వపు సర్టిఫికేటు ఇవ్వమని పై కోర్టులో S.O.P.No.54/2024 వాయిదా వేసియున్నారు. కావున ఎవ్వరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై **తే15-11-2024**దిన పై కోర్టులో **ఆరోజు ఉదయం 10.30 గంటలకు** వకీలు ద్వారా గానీ స్వయంగా గానీ కావలెను. లేనియెడల ఎవ్వరికి ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి తీర్మానించబడును.

బందా శ్రీనివాసులు, B.A., L.L.B.,
పిటిషనరులు తరపు అడ్వకేటు, నెల్లూరు.
సెల్: **95508 19473**

CHANGE OF NAME

I, SYED NAWABJOHN (Old Name), Resident of D.No.19-1-699, Kamati Street, Masque Center, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as

SYED NAWAB JAN
(New Name)
S/o SYED HAYATH BASHA

CHANGE OF NAME

I, BITRAGUNTA CHAITHANYA KUMARI (Old Name) wife of BITRAGUNTA PADMAKAR REDDY, resident of D.No. 11-33-615/3A, Navakoti Street, Vengalarao Nagar, Kavali Town, SPSR Nellore Dist. A.P. hereby declare that I have changed my name as

BITRAGUNTA CHAITANYA
(New Name)
hereafter call all purpose in future.

CHANGE OF NAME

I, SIRISHA THUMMALA, (Old Name) resident of Flat No. 302, Kings Paradise, 2 nd Street,Vasavi Nagar,Balaji Nagar, Nellore - 524002, SPSR Nellore Dt.(A.P). Shall henceforth be known as

SIREESHA THUMMALA
(New Name)
W/o THUMMALA SATISH